

ఓమ్.

శ్రీపార్వతీపరమేశ్వరాభ్యాంనమః.

శ్రీసీతారామాభ్యాంనమః.

శ్రీసాకేతకోదండరామశతకము

సీ॥ శ్రీరఘుకులదుగ్ధసింధురాకాసోమ యమలగుణాఢ్య సీతాభిరామ
విపులశార్ఙ్గ్యాస్త్రత్య విజితభార్గవరామ ఖరదూషణాది రాక్షసవిరామ
వాలిజీవానిల ఫణిమార్గణోద్ధామ ఘనశైలసింధుబంధనలలామ
రావణాద్యహితపర్వతకులసుత్రామ రుచిరచిదానందరూపభూమ

తే॥ గీ॥ బుధజనచకోరసోమ సంపూర్ణకామ । ఘననిభశ్యామ సద్భక్తవినుతనామ
లలిత సాకేతనగరీలలామధామ తారకబ్రహ్మనామ కోదండరామ॥

౨ శ్రీజనకాత్మజా చిత్తసారసభృంగ విపులవేగవిహంగ విభుతురంగ
పరిపోషితగ్రావ భయభద్రసారంగ యతిశయానంద పూర్ణాంతరంగ

దాససంచయనిప ధ్వాంతఖండపతంగ కుంభకనిహాక సాతూమనంగ
య్యాశ్రితకరుణాకరసాంచితపదసారంగ కుశికసుతకృత్య మంగళాంగ
శమదమాదికసంగ పజ్జనితగంగ । ధ్యానమాత్ర పరితోషితవిహంగ
లలితసాకేతనగరీలలామధామ । తారకబ్రహ్మనామ కోదండరామ॥

3॥ మర్కటసంతాన మండలేంద్రునికీతి సల్లాపసౌఖ్యంబు సలుపలేను
ఖగసంతతిశ్రేష్ఠుండైనగు జటాయువుకీతి శ్రీరామవాక్యసుగతి మెప్పింపలేను
అతిబలాఢ్యుండగు వాంజనేయునికీతి శారీరకకష్టంబు సలుపలేను
అధికభక్తుండగు విభీషణునికీతి బహుమానములు మెప్పుబడపలేను
ఉరుతరప్రేమ వాండ్లయట్లు నాకీతి । వరివైన సేవనీకు నాశక్తి కోలంది॥ లలిత॥

౪॥ శ్రీనాథహార సురశ్రేష్ఠులవినుతించి లక్ష్మీఉమాశారదలను భజించి
దైవ్యమాతువుని సోదరసహస్రములనెల్ల సంకీర్తించి వాల్మీకిముఖ్యులం బ్రణుతిచేసి
కాళిదాసాది సత్కవులకు [illegible] దూతికి సన్నుతులను వందన మొనర్చి
కోరిసీతారామ గుణగణగేయోద్భవ సంతానంబు వినుతిచేసి
తావకాంకితముగ భక్తిభావముప్ప । [illegible] గ్రహింపు॥ లలిత॥

౫॥ పార్వతీపతిశిరః పరిలుఠజ్జాహ్నవీ వక్త్ర [illegible] నవఫేనంబు వాపవన్నె
పదియారుకళలచేఁ బరగుచంద్రు [illegible] సమానమైన మోదంబుసలుపవన్నె
చందనతరువుగ్ర దండ [illegible] ప్రాత యొంటి [illegible] సౌరభ్య [illegible] వన్నె
కన మెప్పుగా నికుంఖండంబుకాటిల్య [illegible] మైనమాధుర్య మొదవవన్నె
భవదభిఖ్యానరచిత కావ్యంబు [illegible] సాకమునగాదె [illegible] సంభరితమైన॥ లలిత॥
౬॥ పరసంబులో [illegible] [illegible] గా [illegible] చినట్లు
జలదంబు మున్నీటి జలము [illegible] ప్రావ [illegible] గా [illegible] ట్లు
కతకంబు మలినోదకంబున [illegible] పరిశ [illegible] నట్లు
సంజీవకరణి భూస్థలి [illegible] గాఁ [illegible]
రామరామాయన [illegible] [illegible] సోత్రిపాతకులనైన॥ లలిత॥
౭॥ రంగదుత్తుంగతరంగ [illegible] మున్ను [illegible] వచ్చు
సర్వభూతోద్భవ [illegible] ముల [illegible] బుసంపవచ్చు
గ్రహసంచయప్రభా కలిత [illegible] తారకల [illegible] వచ్చు
పటుదీర్ఘశాఖానిబద్ధశమీవృక్ష దళములెన్ని యుటంచుఁ దెలుపవచ్చు
దేవభవదీయఘనతర దివ్యగుణక । దంబ మెన్నఁగ నేరికిందరము గాదు॥ లలిత॥

౮॥ విషధరేంద్రుఁడు తనవేయినోరులతోడ వదలక యేవేళఁ బలుకుచున్నఁ
దోయజాప్తుఁడు తనవేయికరంబుల రయముగా నేవేళ వ్రాయుచున్న
విబుధనాథుఁడు తనవేయిలోచనములఁ గలకాల మెల్లను గాంచుచున్న
విధిశంకరులు దాము వేయివిధంబులఁ జిరకాలము స్తవంబు సేయుచున్న
జగదధీశ్వర భవదీయ సుగుణవితతి । కంతమిదియని చెప్పంగ నలవియగునె॥లలిత॥

౯॥ అధికశౌర్యాఢ్యుండవనఁ బార్వతీనాథు పటుకార్ముకము విఱుచుటయె సాక్షి
యకలంకచరితుండవనఁగఁ బాషాణంబుఁ గుటిలకుంతలఁగఁ జేయుటయె సాక్షి
చతురుండవనఁ గపిప్రతతిచే భూధరపటలి సేతువురచించుటయె సాక్షి
నిఖిలేశ్వరుఁడవన నీటిపైఁగొండల దిటవుగాఁ దేలఁజేయుటయె సాక్షి
యంబుజేక్షణ నీమహిమాతిశయము । గొప్పతనమును నెంతనిచెప్పవచ్చు॥లలిత॥

౧౦॥ సతతంబు భక్తవత్సలుఁడవీవనుటకు మున్నుప్రహ్లాదుని బ్రోచినావు
శరణాగతత్రాణపరుఁడవీవనుటకు ఘనతవిభీషణుఁ గాచినావు
దాతయనెడుపేరు దాల్చితీవనుటకు నినజునకభయంబు నిచ్చినావు
ఆర్తులబాధల నడఁచితీవనుటకు మించిగజేంద్రు రక్షించినావు
సద్గుణంబులకీవె యాస్థానమనఁగ । సందియంబేమి కలదయ్య యిందిరేశ॥ లలిత॥

౧౧॥ భక్తవాత్సల్యంబు పరమధర్మమునీకు నౌదార్యగుణము నీకాటపట్టు
శరణాగతత్రాణపరతముఖ్యమునీకు నార్తులఁబ్రోచుట కీర్తినీకు
దురితవిభేదంబు తోడఁబుట్టువునీకు ముక్తిదానము మహాసక్తినీకుఁ
గరుణారసము చేతికంకణంబగునీకు సకలగుణాళి భూషణమునీకుఁ
గాన నినువేఁడినాఁడ నో కంబుకంఠ । లాతిఁగాఁజూడకుమునన్నుఁ బ్రీతిఁగనుము॥

౧౨॥ వసుమతీపుత్రికా వల్లికాకలితంబు ఘనబాహుశాఖా ప్రకాశితంబు
పరిచలల్లోచన బంభరావాసంబు నఖపుష్పసంచయానందదంబు
హస్తపాదాద్యవయవదళోద్దామంబు వాఙ్మకరంద సువాసితంబు
విబుధముక్తిఫలప్రవితరణశీలంబు భక్తఖగాలాప భాసురంబు
రామనీవనియెడు కల్పభూమిజాత । మెపుడు నాదండనుండ నాకేమికొదువ॥ ల॥

౧౩॥ వామభాగమున సీతామహిళామణి సౌదామినీలత చందమొప్పఁ
గరికరంబునుబోలు కరతలంబునవిల్లు గోత్రారిచాపంబు కొమరుమీర
జయవిజయాదులు సల్పుస్తోత్రంబులు స్తనితంబులట్టులఁ దాండవింప
బహుళనిర్గళిత కృపాసారమే వేళ నమృతవర్షంబును ననుకరింప
జలదమునుబోలురామ నాతలఁపులోని । యిచ్ఛలను సస్యములఫలియింపఁజేయు॥

౧౪॥ రంగారు మేన బల్బంగారు జిగిచేరు జనకజ వామపార్శ్వమున నిలువఁ
బవనపుత్రుఁడు పురోభాగమందునఁ గొల్వ సౌమిత్రి వెన్క నంజలి ఘటింప
నిరుగేలంకులఁ జేరి భరతశత్రుఘ్నులు వింజామరలఁ బూని విసరుచుండ
వినుతింప రవిజవిభీషణాంగద జాంబవంతులు వాయ్వాదిభాగములను
గొలువుదీరిన శ్రీరామ కోర్కెదీర । భక్తియుక్తుండనై నిన్నుఁ బ్రస్తుతింతు॥ లలిత॥

౧౫॥ నిఖిలజగజ్జాత నిర్మాత మూలప్రకృతియైన లక్ష్మి ధాత్రిసుత గాఁగ
నసమాన పాంచజన్యసుదర్శనంబులు భరతశత్రుఘ్న ధీవరులు గాఁగ
బర్యంకమైయొప్పు పన్నగాధీశుండు సహనీయమూర్తి లక్ష్మణుఁడు గాఁగ
నఖిలసాక్షిస్వరూపాంతరాత్ముఁడవీవు పుడమియందున రాఘవుఁడవు గాఁగ
దాసజనముల రక్షింపఁ దలఁచి దేవ । హితము సేయంగ నవతారమెత్తినావు॥ లలిత॥

౧౬॥ సకలధౌతఖురవిషాణవత్సక గోశతము వేదవిద్విప్రతతికొసఁగుట
యసకృదావృత్తి గంగాదిమహాపుణ్య నదులనిమ్మను మజ్జనము సలుపుట
సంపూర్ణదక్షిణోత్సర్జనపూర్వకంబుగ యజ్ఞసాహస్రముల జరుపుట
నియతోపవాసంబు సలుపుట వసుధా సుధాశనకోటికి నన్నమిడుట
నిర్మలశ్రద్ధ నిన్ను ధ్యానించునట్టి । ఫలముతో సమభాగంబుఁ బడయఁగలదె॥ లలిత॥

౧౭॥ పుండరీకదళాక్ష పుండరీకసురక్ష పుండరీకకరాభ భుజవిలాస
విమతధరాహితపత్ర విమతధరస్తుతిపాత్ర విమతధరసంకాశ విమలగాత్ర
ద్విజరాజనిభతుండ ద్విజరాజనిభకాండ ద్విజరాజసన్నుత దివ్యపాద
శంబరాహితతాత శంబరాభ్యుద్ఘాత శంబరనిధిమహాశయన నేత
సరసరసికమహాదయాపర పరాత్మ । వరద వరధరధర ధరాధరవరేణ్య॥లలిత॥

౧౮॥ జలదాంగక విహంగకులపుంగవతురంగ మదభృంగకచసంగ మధువిభంగ
బలశిక్షితవిపక్ష బలిరాక్షసుపక్ష కరిరక్షణవిచక్ష కమలజాక్ష
నగవర్యసమధైర్య నరవర్యఘనశౌర్య కలితార్యజనకార్యకరణధుర్య
బహుళక్తసువివిక్త వరభక్తదృఢసక్త సువిరక్తజనరక్త భవవిముక్త
నరకసురపరగిరిసురపరిబృఢహారి । గరళధరవరపరికర దరకరధర॥ లలిత॥

౧౯॥ గోవింద కృష్ణ ముకుంద దామోదర దశరథసుత జనార్దన రమేశ
వామదేవస్తుత వారిజాయతనేత్ర కమలాననాహారి కంబుకంఠ
పక్షీంద్రవాహన పద్మనాభసుకేశ కరిరక్ష దుగ్ధసాగరశయాన
నారాయణా జగన్నాథ పరాత్పర వరద దయాపర భక్తపోష
యనుచు నీదివ్యనామంబు లనుదినంబు । నరసి నామదిభజియించునటులఁజేయు॥

౨౦॥ అజహరాదులకెల్ల సాధారుఁడవటంచు వారకనీదండఁ జేరినాఁడ
గరిమొఱవాలించి కాచితివీవంచు గట్టిగానె మొఱవెట్టినాఁడ
నఖిలార్థములనీయ నతిసమర్థుఁడవంచు మంచిగా నిన్నాశ్రయించినాఁడ
దండంబులొనరింపఁ దప్పుగాదటంచు ముందరగానిక్కి మొక్కినాఁడ
బలుకక పరాకుసేయుట పాటిగాదు । బిరుదులెల్ల నువ్యర్థమౌఁ బ్రీతిఁగనుము॥ లలి॥

౨౧॥ శ్రీకరా లోకరక్షాకరా రిపుసంఘభీకరా సద్గుణానీకరార
యిందిరావరభక్త మందిరావిలసద్రిం దిందిరాసితకేశ యిందురార
సాగరాబంధ సన్నాగరాడ్దక్షశ్రీ భోగిరాట్పర్యంక వేగరార
భూవరా ఫుల్లరాజీవరామాక్షస ద్భావరాజేంద్రనన్ బ్రోవరార
కొల్లగాఁగొల్తు నెల్లెడ నుల్లముల్ల । సిల్ల నీపదపల్లవ తల్లజంబు॥లలిత॥

౨౨॥ అయ్యరా సాముద్దులయ్యరా నన్నుగన్నయ్యరా నావరాలయ్యరార
యేలరా యిటుపరాకేలరా జాలిలేదేలరా తడవింకఁజాలురార
లేవరా నాదిక్కునీవరా యిఁకనన్నుఁగావరా రాకున్న లేవరార
పెంపరా తిప్పమన్నింపరా పాపముల్ద్రుంపరా నసుగటాక్షింపరార
నీదుపాదములాన నేనిన్నుమానఁ । బరిగననుగావరమ్మ నీపదమునిమ్ము॥ లలిత॥

౨౩॥ ధర్మభంగములేక ధరఁ బ్రోవఁగాఁ బుట్టి ధర్మభంగముచేసి తనిసినావు
పుణ్యజనులనెల్లఁ బోషింపఁదలపెట్టి పుణ్యజనులఁ బొరిపుచ్చినావు
భువనరాశిభయంబుఁ బోఁగొట్టనూహించి భువనరాశికి భీతిపూన్చినావు
పరవిభీషణదైత్య వారణార్థివై లంకఁ బరవిభీషణ దైత్యుఁ బరపినావు
ఇట్టి సువిచిత్రకార్యంబు లెల్లసలుప । నీకెతగుఁగాక యొరులకీ నేర్పుగలదె॥ లలిత॥
౨౪॥ వనవాసలోలతఁ బరగువాఁడవుగాన వనవాసలోలతఁ బరగినావు
కమలానుసరణంబు గాంచువాఁడవుగానఁ గమలానుసరణంబుఁ గాంచినావు
అరిదరకరుఁడవై యలరుచుండుదువుగాన నరిదరకరుఁడవై యలరినావు
వివిధాగమములలో వెలయుచుందువుగాన వివిధాగమములలో వెలసినావు
స్వీయకృత్యంబులనె ధాత్రిఁ జేసినావు । దేవమణివయ్యు మానవదేహమంది॥ లలిత॥
౨౫॥ మొదలనిన్నొందని మూలప్రకృతిఁగొని బ్రహ్మాండకోటి నుత్పత్తిచేసి
యాకాశవాయ్వనలాంబు భూమయమైన యఖిలప్రపంచంబునందునిండి
యాజగంబునకు దశాంగుళంబులు నున్నతుండవై విశ్వరూపుండవగుచు
గరిమమహత్తునకంటె మహత్తువై యణువుకంటెను మఱియణువువగుచు
సకలకర్తృత్వభోక్తృత్వ సరణినొప్పు । విశ్వనాయక నిన్నునే వేడ్కనెంతు॥ లలి॥

౧౬॥ హారకోటీర కేయూరాది బహుళరూపంబులొందిన హాటకంబుభంగిఁ
బటఘటకుడ్యాంబు భవనాదికప్రదేశ వ్యాపకాంతరిక్షంబుభంగిఁ
బహ్వాకరోదక భాండాదిక ప్రతిబింబిత సూర్యబింబంబుభంగి
బహువిధఘటశరావ ప్రముఖంబుల మఱిఁ గాంచుచుండెడు మన్నుభంగిఁ
దలఁచిచూడ నుపాధిభేదములవలనఁ । గడుస్వరూపంబులొంది తొక్కరుఁడవీవె॥

౧౭॥ సాగరాంబరవిభా స్వన్నిధిజాలంబుఁ దనదుగర్భంబునఁ దాల్చినట్లు
అలశమీభూజాత మగ్నిహోత్రంబును దనదుగర్భంబునఁ దాల్చినట్లు
నిమ్నగానాథుండు నిరుపమరత్నాళి దనదుగర్భంబునఁ దాల్చినట్లు
అలసరస్వతినది యంబుసంఘంబును దనదుగర్భంబునఁ దాల్చినట్లు
పరమపూరుష బ్రహ్మాండభాండసమితి । నీదుగర్భంబునందున నిల్పినావు॥ లలిత॥

౧౮॥ కరములనొసఁగి యాకలిదీర్చెదునటంచు మీరిచకోరముల్ కోరుచుండు
నుప్పొంగఁజేసి మహోత్సాహమొసఁగునటంచు సాగరము కాంక్షించుచుండు
వికసింపఁగాఁజేసి వెతదీర్చెదునంచుఁ గలువలాశ్రయమును సలుపుచుండు
గరమొప్పసామర్థ్య గరిమనిచ్చునటంచు నోషధుల్ స్తోత్రంబు లొసఁగుచుండుఁ
జందురునియట్లె సద్భక్తజనులునిన్ను । నిచ్చగింతు రఖిలకాంక్షలిత్తువనుచు॥లలిత॥

౨౯॥ జంభారిదంభోళి జృంభదుర్వారధారఁ జండంబునను విపత్సమితిఁగూల్చు
వీతిహోత్రుఁడు శుష్కవిపినవృక్షంబుల నటువలె దురితచయంబుగాల్చు
గంధసింధురము బల్ కనలి తామరతూండ్ల లాగు మనోవ్యాధులను విదల్చుఁ
జండసింహంబు వేదండగండంబుల క్రమమున దారిద్ర్యసమితిఁ జీల్చు
నంబుజోదర నీదు నామంబుమహిమ । నెంచ శక్యంబగునె యవ్విరించికైన॥ లలిత॥

౩౦॥ కుముదంబు యామినీరమణుఁగోరెడుభంగిఁ జక్రవాకంబు భాస్కరునిభంగిఁ
జాతకవిహగంబు జలదాయకునిభంగిఁ జంచరీకంబు పుష్పంబుభంగి
నే వేళఁ బికము క్రొమ్మావిచిగురుభంగి సంబుజాతమును రాయంచభంగి
నత్యంతపాన్థుఁ డబ్జాకరముభంగిఁ బ్రజలు ధర్మాత్ముఁడౌ ప్రభువుభంగిఁ
జేరి మదిలోన నిన్ను నేఁ గోరినాఁడఁ । గామితార్థములిచ్చి నన్గాతువనుచు॥ లలిత॥

౩౧॥ శతకోటిభాస్కరసంకాశ మణికిరీటము భాసురోత్తమాంగమున వెలయఁ
దారకస్ఫురితరత్న ప్రతిబద్ధకేయూరముల్ భుజముల నల్లసిల్లఁ
గరనీరజమున శంఖగదాసుదర్శనాదిక సదాయుధములుఁ దేజరిల్ల
నిండుచందురుఁబోలు నెమ్మోమునందు మందస్మితరుచి తళత్తళలనీన
వాఙ్మనోఽతీత సౌందర్యవాసమైన । నీదురూపంబు జూపు నానేత్రములకు॥ లలిత॥

32॥ వృక్షముల్ విదళించువిధమున ప్రత్యగ్రవయ్యలుగఁ జీల్చెదరు ఖడ్గాభిహతులఁ
గొండలనింద్రుండు ఖండించునట్లు చెక్కలుగఁ జేయుదురు బల్కనలి గదలఁ
దారువృందు పాములఁ దరుగు కైవడి ముక్కముక్కలొనర్తురు ముద్గరముల
హవ్యంబులను సోమయాజి వ్రేల్చువిధానఁ గోసి వైతురు నిప్పుగుండములను
నీదుపాదాంబుజార్చన నెఱపకున్న । పాతకుల యమదూతలు పట్టితెచ్చి॥ లలిత॥
33॥ హలశరాసనశంఖ కులిశాంకుశధ్వజ కల్పకజలజ రేఖాయుతంబు
జలజోద్భవాది మస్తకనిస్తులకిరీట రత్నమహోఘృణీరాజితంబు
దాససంచయపరితాప వృశ్చికసర్ప వహ్నిభయాది నివారకంబు
నియతపూజాసక్తి నిర్మలసద్భక్త కాంక్షాప్రవితరణ కల్పకంబు
సైన నీపదపంకజం బనిశమర్చ । సలుపఁగా నాకు వరమునొసంగుమయ్య॥ లలిత॥
34॥ పశువాహన క్షేత్ర భవనాదివిషయకాకాజలపూర విరాజితంబు
ఘనతరాజ్ఞాన రంగత్తరంగాఢ్యంబు పత్నీమహావర్త బంధురంబు
పృథుసుఖదుఃఖోగ్ర ఫేనసంవ్యాప్తంబు తాపత్రయాచలగోపితంబు
నలఘుతనూజాది జలచరావాసంబు వ్యాకులత్వనినాద భీకరంబు
ఘోరసంసారవారిధిఁ గ్రుంకు నాకుఁ । ద్వచ్చరణసేవయను నావ మెచ్చియిమ్ము॥ ల॥

౩౫॥ అసదృశాకారులై ముసలాదికములూని కాలునికింకరుల్ గదియునపుడుఁ
గాలుగదల్పఁగాఁజాలక లంపటుల్ పన్ని యేమియుఁదోఁచకున్నయపుడు
ఘనజాడ్యముల్ పర్వి కఫముకుత్తుకదట్టి బహుళవేదనలచేఁ బరగునపుడు
దీనాస్యులై పరిదేవనంబెసఁగంగ కుట్వంబు బాంధవులప్పినపుడు
నీస్మరణ కల్గునో కల్గదో స్మితాస్య। యిపుడె నేసేతు నీసేవ నిందిరేశ॥లలిత॥
౩౬॥ జననీజనకులకుఁ జక్కగాఁబూజలఁ బరపకుండిన మహాపాతకుండఁ
జెలువొందఁ బెద్దలు చెప్పినమాటల వినకవర్తించిన వీతయకుఁడ
భక్తితో గురుపాద పద్మమ్ములకునమస్కారముం జేయని కడుజడుండ
వేదశాస్త్రాదిక విద్యాయుతులఁబూజ సలుపకుండిన మోహసంగతుండ
దోషములనెల్లఁ జేసితి శేషశయన। పాతకుండను ననుగావు పద్మనయన॥ లలిత॥
౩౭ బహుళతరాజ్ఞానవశమునఁ గొన్నాళ్ళుఁ జిన్నతనంబుచేఁ గొన్నినాళ్ళు
నాటపాటలఁ బ్రబలాసక్తిఁ గొన్నాళ్ళుఁ గోదమప్రాయముచేతఁ గొన్నినాళ్ళు
గురుతరసంసార గోష్ఠిచేఁ గొన్నాళ్ళు మున్నతధనకాంక్షఁ గొన్నినాళ్ళు
గర్వాతిరేక సంగతిచేతఁ గొన్నాళ్ళుఁ గోర్కెలుంగక కొన్నినాళ్ళు
నిటులజరుపుచు నీసేవ నెఱుఁగనైతి। నెటులకడ తేర్చెదవొ నన్నుఁ గుటిలమతుని॥

౩౮ వాల్మీకికై వడి భవదీయచరిత ప్రపంచంబురచియింపఁ బటుఁడఁగాను
నారదమౌనిచందంబునఁ దావక గానంబులనొనర్ప ఘనుఁడఁగాను
కైలాసవిభునిక్రైవడి భవన్నామసారంబు నెఱుంగ నేర్పరినిగాను
మౌనీంద్రులట్లు నిన్మానసంబుననిల్పి భజియింప నేగొప్పవాఁడఁగాను
ఒక్కదండంబు నీకు నేనొసఁగువాఁడఁ । బుత్రునిగ నన్ను భావించి ప్రోవుమయ్య॥
౩౯॥ అడుగకయున్నఁ నారాధీశ్వరుడు కుముదమ్ముల కతివికాసమ్ము నొసఁగుఁ
దమ్ములవిందుండు తమ్ములనెల్లను జెలఁగి తానే ప్రకాశింపఁ జేయు
నఖిలలోకమ్ముల కనురక్తి మేఘుండు పాలుపొంద జీవనమ్ములనొసంగుఁ
గల్పకభూజంబు కామితార్థంబుల హితబుద్ధి విబుధుల కెప్పుడిడును
అటుల నీవును భక్తేప్సితార్థమిడుట । సహజమే కాన నాశ్రయించంగవలెను॥ ల॥
౪౦॥ కులవృత్తివీడిన క్రూరుఁడజామిళుం డెదనిన్నుఁదలఁచి నీపదముగాంచెఁ
దస్కరతావృత్తిఁ దనరువాల్మీకి నీ కథలనురచియించి ఘనతనొందె
నెంగిలిపండ్లొసంగిన శబరినీ కరుణాగసమున మోక్షంబువడసె
నన్యులనేకులు నతిదురాత్ములు తావకానుగ్రహమునఁ గృతార్థులైరి
యెట్టిపాపాత్ములైన నిన్నిచ్చదలఁపఁ । గాంక్షహస్తతలామలకంబుగాదె॥ లలిత॥

౪౧॥ పాషాణరూపసంప్రాప్త గౌతమసతీ శాపవిమోచనాస్పదముపదము
విమలమానసభక్త సముదయభవబంధ దుఃఖభీతిసంహార కరముకరము
రావణకుంభకర్ణ ప్రముఖాసురగణ బలాద్ధర్వ మారణమురణము
స్థావరజంగమాత్మక చతుర్దశలోక తతభారవహన సాదరముదరము
నీదుమహిమాతిశయము వర్ణింప గట్టురాయుపట్టనకనికిం దరంబటయ్య॥ లలిత॥
౪౨॥ ఎయ్యదిరాహున్ని తోయల్లిగబ్బిగుబ్బల నిర్ధ్వక్రముగాఁ బాడువెట్టె
నెయ్యది కేతునియింతి యధరవిద్రుమంబు నొక్కులనెల్ల మాన్పివేసె
నెయ్యది లంకాపురీశానుజా నాసికను నలంకారసంఘటనమాన్చె
నెయ్యది మత్తవైరీంద్రభామల కేశపాశంబువోగొట్టబంధనమొచ్చె
నట్టితావక శౌర్యంబు నధిగమింప । నలవి యెవ్వారికగుఁ బంకజాయతాక్ష॥ లలిత॥
౪౩॥ అతిభీకరాకార యుతమాపయోరాశి యలుకొందెనే భూతలాధిపునకు
నేరాజులకు నెత్తగారానిశివువిల్లు తృణసమంబయ్యెనే జనవిభునకుఁ
గానరే గెడు సర్వవానరుల్ శిరసావహించి తాజ్ఞలైరి యేపృధ్వీపతికిఁ
జరణసంగతిని పాషాణంబు లోకసుందరియైనిలిచెనే ప్రతాపఘనికిఁ
జిత్రచారిత్రములునీకె చెల్లెఁగాని । వింతలీలాగు నెవరుగావింపఁగలరు॥ లలిత॥

౪౪॥ ఒకచోట నేవేళనుండని దొకపత్ని యునికిఁ బాయక యుండు నొక్క పత్ని
యభ్రంకషభయంకరాదభ్రవీచికా నవదంబునిధి శయనస్థలంబు
ఘనగరళానలోద్గమదున్నమత్ఫణా విలసితుండగు సర్పవిభుఁడు శయ్య
ఫణిఫణాంతర్మాంసభక్షణ నిరతచిత్తుండగు వైనతేయుండు తేజి
యెట్లు వేఁగదో యద్భుతం బెన్న నీదు। పాటవము నీకె తెలియుంగవలయుఁ గాక॥౧॥

౪౫॥ నీదుకుమారుండు నిఖిలజగజ్జాల నిర్మాణసంరంభ నిర్వాహుండు
నీపాదభవపుత్రి నియతమర్త్యవ్రాత పాపతమశ్చండ భానుదీప్తి
నీ పెద్దకోడలు నిజపదాశ్రితతతి జ్ఞానప్రవితరణ కల్పవల్లి
నీదుభార్యామణి నిఖిలప్రపంచమహత్తరైశ్వర్య దానాతిచతుర
యహహ నీదుకుటుంబ మహత్త్వసగణి। జనులకాశ్చర్యమధికంబు సలుపకున్నె॥౧॥

౪౬॥ పరమయోగీంద్ర హృద్వనజభక్తిమరందపాన కాంక్షాచర ద్భృంభరంబ
కుంభినీతనయోపగూహనపంజర రమ్యభాషావిచరచ్ఛుకంబ
పరిపూర్ణభక్తి సంభరితభక్తవ్రాత తృషితచకోర రాత్రీశబింబ
యతిఘోరసంసార వితతపారావార తారణబహుసమర్థ ప్లవంబ
రామ రామగుణారామ రమ్యనామ। రయముతో నాకడకు నేఁడు రాఁగదయ్య॥౧౦॥

౪౭॥ సకలజగంబుల సంరక్షణ మొనర్చి యెల్ల వేళలఁ బెంపఁ దల్లివీవ
యతులితహితమార్గ మరసి బోధించి పెద్దఁ జేసి పోషింపఁ దండ్రివీవ
పృథుకృపారస సదౌషధమిచ్చి భవబంధవిపులరోగము మాన్ప వెజ్జువీవ
మందారభూజంబు చందంబునను మహాత్సంపదలనొసంగ దాతవీవ
ఘనసహాయ మొసఁగఁ జెలికాఁడవీవ । కూడి మేలొనరింప సైదోడువీవ॥ లలిత॥

౪౮॥ శరచాపధరుఁడవై సకలతాపసులకు నభయదానములఁ జేయంగలేదె
గాధేయముఖతాపసాధీశ్వరులయజ్ఞ సమితినిర్విఘ్నత జరపలేదె
యజ్ఞమిత్రసనాథవాదికుటుంబముల్ నిలిపి ప్రతిష్ఠల నెగడలేదె
హావణంబున విభీషణాదిక రాజ్యాభిషేకోపకారముల్ చేయిలేదె
యిట్టికార్యంబులొనరించినట్టినీకు । నెంతపనియిది నన్ను నీచెంతఁ జేర్ప॥ లలిత॥

౪౯॥ ఆవాహనంబు విహగవాహనారూఢ యాసనంబు జగన్నివాసఖేల
యర్ఘ్యంబు నిడుదు ననర్ఘభూషణధరా పాద్యంబు మౌనిసంవేద్యరూప
యాచమనీయంబు ఖేచరాధిపవంద్య స్నానమర్పింతు సద్గానలోల
యాభరణము జగదాభరణాకల్ప పూజలిడుదు జగత్పూజ్యచరణ
గంధమర్పింతు పూతవైరిగంధనీకు । దండమొసఁగెద శార్ఙకోదండహస్త॥ లలిత॥

౫౦॥ గురుతరభక్తి సంభరితాంతరంగంబునఁ బ్రకలితరజ్జుడోలికగఁ జేసి
సాంద్రసాధనచతుష్టయమనియెడు హిరణ్మయశృంఖలంబుల మాటువెట్టి
నిశ్చలధ్యాననిరతియనెడు పృదు స్పర్శసంగతమగు పరుపుఁబఱచి
యలఘుసేవాసక్తి దలగడగావించి ప్రణవమంత్రంబను పట్టెవట్టి
నామసాహస్రమనుకీర్తనలఁజదువుచుఁ । బృథ్వితనయుమనిన్నునూవెదనురమ్ము॥ ల॥

౫౧॥ పరమమానసగణ్య భక్తపరాధీన నిజముగానీపూజ నేనుమాన
నిన్ను బోలినయట్టి నెఱదాతలనుగానఁ గాలవారణమేల కరుణఁబూన
నీరక్షణమునకు నేనుపాత్రుఁడఁగాన ? యార్తులఁబ్రోచితి వల్లకాన
ఘనతమీరగనన్నుఁ గాచినమాత్రాన నీకీర్తివోవునే నేటితోన
ఖగకులేశ్వరయాన,జగన్నిదాన । ధర్మమయభూషణవితాన, భాసమాన॥ లలిత॥

౫౨॥ కోమలఘనదేహ నీమానసము వెన్న యలవియగు నెనీగుణాళులెన్న
మన్నించినాతప్పు కన్నులఁగనుమన్నఁ గరుణనింకెవ్వరు గాతురన్న
యన్యులనేఁజేరి యాశ్రయింపనటన్నఁ బ్రాపుచేర్పవిదేమి పాపమన్న
రక్షింపమన్న వార్తలనువెవ్వరువిన్న నీకీర్తినేటితో నింకునన్న
పన్నగాధీశపర్యంక, వరగుణాంక । ఖండితద్విరదేశ్వరగ్రాహశంక॥ లలిత॥

౧౩॥ తలఁపగానీకు భక్తులమానసమెయిల్లు నిఖిలేశ్వరుఁడవన నీకె చెల్లు
మున్నుద్రుంచితివీవ ముక్కంటిదొరవిల్లు తలఁపనిద్దోసముల్ తల్లడిల్లు
నీదుకోపము దైత్యనిచయంబునకుముల్లు చెలఁగునీశరవృష్టి చిత్తజల్లు
త్వత్కృపజనులకు వాంఛలవెదజల్లు భయములునినుఁదలఁపంగడుల్లు
ఫుల్లపంకజనేత్ర, జీమూతగాత్ర । పరమపావనచారిత్ర, పాపజైత్ర॥ లలిత॥

౧౪॥ సకలకాంక్షితములొసంగెడునీచూపు సిరులిడనేలచే సెదవురాపు
వర్ణనాతీతమై వరలెడునీరూపు ముదముననానేత్రములకుఁజూపు
పరమభక్తాళికి దొరకెడునీప్రాపు నిలవినుతింపఁగ నెవ్వఁడోపు
నీనామమంత్రంబు నిఖిలాఘములఁబాపు నొనరఁగూరిమిని నాయొద్దదాపు
దాపురపుమాటలేల నాకాపువీవ । కోపమేటికి నన్నుబ్రోవఁ గోర్కెలీవ ? ॥ లలిత॥

౧౫॥ కంటిని తెప్పవై ఖరిఁగావుమాయంటి నీడకునన్ను నీవాఁడనంటిఁ
దప్పులనెంచుట ధర్మంబుకాదంటి నితరులనేనాశ్రయింపనంటి
మానకయెపుడు నీకేనుశరణంటి నేరములెల్ల మన్నింపుమంటి
నవనిలోనావంటి యపరాధిలేఁడంటి దిక్కునీవేయని తెలుపుకొంటి
వినుతిఁజేసినరావేలవెంటనంటి । నీమదికరఁగదాయె నేనేమిసేతు॥ లలిత॥

౫౬॥ సుధఁజిల్కు నీవంకి కథలను జదివించి మఱి నీపదముల నమస్కరించి
రమ్యమౌ నీమహాద్వారంబుఁ బ్రవేశించి యనిశంబుఁ దావకాజ్ఞను వహించి
రజితవేత్రముల బరాబరుల్ గావించి దివ్యాయుధముల నెత్తి నిధరించి
ముక్తాతపత్రంబుఁ బూనినిక్ సేవించి చరణతీర్థముఁ ద్రావి సంతసించి
భక్తి నీకుపచారము కర్పణము యాడిచ్చు నట్లు । చేరి వరమిచ్చి నన్ను రక్షింపరాదె॥ లలిత॥
౫౭॥ వందిచందానఁ గైవారమొనర్చితి నపరాధిరీతి దైన్యమున నంటిఁ
బసిబాలువలె వెంటఁ బడి బతిమాలితి భటుఁడట్లు తప్పుదల్పకుమయంటి
శరణాగతుల విధాన మొరవెట్టి వేడితిఁ జనవరివలె నన్ను సాకుమంటి
నెప్పుడు నాధుని చొప్పునఁ బాహి పాహి యటంచు దండంబులిడుచునుంటి
స్వప్నముననైన నీదు దివ్యద్విలాస । శోభనాకామరూపంబుఁ జూపవేమి॥ లలిత॥
౫౮॥ పిలిచినంతనె వచ్చి ప్రియవాక్యములఁ బలికిన నోటిముత్తెముల్ చిందిపోనె?
భాసురంబైన రూపముఁ జూపఁగా నీదు మూలదాఁచిన సొమ్ము మునిఁగిపోనె?
మొరవెట్ట నాలించి యరుదెంచినంత నీ కయిన ప్రతిష్ఠకు హానియౌనె?
హితబుద్ధిఁ గాంతుల నిచ్చినంతనె నీదు తాతలిచ్చిన సొమ్ము తఱిగిపోనె?
నోటిమాటకునైనను నోముసోఁచ । నైతినా? నిన్ను నాకన్నులారఁ జూచి॥ లలిత॥

౫౯॥ కోపమా నేసేయుపాపమా నాభక్తిలోపమా నీకూపుం జూపవేమి
కయ్యమా యిటుసేయ నెయ్యమా నీకు మాయయ్యమన్నం జెంత దియ్యవేమి?
చూడవా కన్నతల్లి వీడవా మోండి నీవాండ వాలుగ మాటలాడవేమి?
పలుకవా యేమైనయలుకవా నవవిల్తు మొలకవాదమ కృపంజిలుకవేమి?
వేడ ననువీడ నెవ్వరివాండ నేర్పు। కాండ నీకీర్తియేడ నీజాడయేడ॥ లలిత॥

౬౦॥ రమణీయమణికిరీటము నీయంగవద్దు అంగదద్వయము నొసంగవద్దు
కరకంకణావళుల్ కాన్కలీయంగవద్దు కనకశాటియు నాకుం గప్పవద్దు
చెలిమి మెలత్రాడు లీలం జుట్టంగవద్దు లలితగంధాదుల నలందవద్దు
పొంకమౌ యుంగరంబులం దొడంగంగవద్దు అతుల వస్త్రాద్యలంకృతియువద్దు
మక్కువనుగోరితిని ముక్తినొక్కదాని। సంతసంబున నాకు నొసంగరాదె॥ లలిత॥

౬౧॥ అంభోధివలయిత కుంభినీతలభార భరణరమాభూతి మరచినావొ
భీమాతివిపుల సంగ్రామకేళులదైత్య దళములసమయించి బడలినావొ
ఆంజనేయ విభీషణాది భక్తజనాళి వినుతింప నామొరల్ వినంగరావొ
సీతనీతుండితండు వీనిసన్నుతులెంత కానిమ్మనిపరాకు పూనినావొ
తవిలి మొరంబెట్ట నొక్కపద్యమునకైనం। బరిగనో హాయటంచును బలుకవేమి॥ ల॥

౬౨॥ మారుతాత్మభవుఁడు ద్వారప్రదేశంబు కంటికెప్పవిధానఁ గాచుచుండె
ననుజత్రయము పరమాప్తులకై వడి వేడ్కతో నెపుడు సేవించుచుండె
రతిశతశృంగారవతియైన జానకి మచ్చికవిడియంబు లిచ్చుచుండెఁ
గరములమోడ్చి యంగదవిభీషణముఖుల్ శిష్యులై పనులెల్లఁ జేయుచుండి
రిటుల నుపచారసమితి సల్పుటకు వీరు । గలరటంచును ననువీడఘనము గాదు॥ లలి॥

౬౩॥ సారసారెకునిన్నుఁ జేరితూఁతల్ వెట్ట ఘనశిలాకంఠుండఁగాను నేను
రాకనీవిందు పరాకుచేసితివేనిఁ గదసికోపమునఁ దిట్టెదను నేను
గద్దరితనమునఁ బ్రొద్దుపుచ్చితివేని సంరంభ చండశాసనుఁడ నేను
వైరంబుఁబూని కన్పడక బారితివేని పదరి నీతప్పు సాటెదను నేను
కాననిశ్రమలేల యీకఠినమేల । కడువిరోధములేల నన్గావరమ్మ॥ లలిత॥

౬౪॥ ఉండుటకిల్లును బండమంచములేక యుగ్రాటవుల శ్రమలొందినావు
అగ్నిసాక్షిగఁబెండ్లియాడిన జానకి నాయడవులఁ గోలుపోయినావు
తమ్మునితోఁగూడి తలఁగనిదుఃఖానఁ జేరిసుగ్రీవు యాచించినావు
అనుజుండు రణరంగమున మూర్ఛనొందిన మరుదాత్మజుని బతిమాలినావు
వనటనిటులొంది యైశ్వర్యవంతురీతిఁ । బిలిచినను బల్కవేమి నీపెద్దతనము॥ లలి॥

౬౬॥ అడిగినంతనొసంగినట్టి బలీంద్రుని ఘనపాశములచేతఁ గట్టినావు
నీకపకారంబు నెరపనియావాలిఁ బట్టి తస్కరుఁడట్లు గొట్టినావు
సీతాసతినిదేఁగఁ జేరికోతులనెల్ల నెట్టెట్టిశ్రమలనో పెట్టినావు
తనరజీవసమానుఁ దమ్ముని లక్ష్మణుఁ దెంపరవై చాలఁ దిట్టినావు
ఇట్టినీనేరములనెల్లఁ గట్టిపెట్టి । యట్టె నానేరముల లెక్క పెట్టెదౌర॥లలిత॥

౬౭॥ తరుణినిజంపుట ధర్మంబుకాదని తెలిసి తాటకిని మర్దించినావు
పౌరులమాటలఁ బాటించి మాలాలి నెలఁతని వనికిఁ బంపించినావు
దనుజేంద్రుపురినుండెనని పతివ్రతసీతఁ దొడరనిప్పులఁ బడఁద్రోచినావు
పగరతమ్మునకు సభయహస్తమునొసంగి తొలుత రాజ్యస్థుగా సలిపినావు
తెలివితక్కువపనులీవె సలిపినావు । తెలివిహీనతనెంచుట తెలివియగునె॥ లలి॥

౬౮॥ పట్టుపుట్టంబులఁ బెట్టెలోఁబెట్టి కడునారచీరలే కట్టినావు
మృదువులౌశయ్యల మేడయందుంచి చెట్లపంచల నిద్రఁజెందినావు
భటగజాదులకు సంబళమీయఁజాలక కోరి మర్కటసేన గూర్చినావు
చెలువమౌమృగమద శ్రీగంధములమాని బూదిమేనెల్లను బూసినావు
నృపులకర్థేచ్ఛ యనుటచే నిక్కమయ్యె । నిట్టిలోభివి నాకేమియీయఁగలవు॥ల॥

౬౮॥ దురితస్థిరాధ్రముల్ దొంగిలిచనునిన్ను భక్తిపాశంబున బట్టితెచ్చి
యంతరంగంబనునట్టి కంబంబున ధ్యానంబనియెడు బల్ త్రాటఁగట్టి
గట్టిగానిట్టట్టు కదలకుండఁగఁబట్టి తావకాఖ్యాదండతతులఁగొట్టి
మత్కాంక్షితంబుల మరియునిచ్చెదనట్లు నీకపరాధంబు సేవిధింతు
దానినీయక యుండిన నేనునీదు । కట్టువిడిపింప నెచటికిఁ గదలెదీవు॥ లలిత॥

౬౯॥ పామరుండనుమహా పాపాత్ముఁడను పరమానినీలోలుండ మందమతుఁడ
నరపశువును వంచనస్వభావుఁడ మదోన్మత్తుఁడ నతికోపమండనుండ
క్రూరుండఁ బ్రాణివిదారుండ నాచారహీనుండ నతివక్రమానసుండ
జ్ఞానహీనుఁడ మోహాసంగతుఁడను నీతివర్జితుండ దురాత్మవల్లభుండ
దూషణమొనర్చితినటంచు రోషమాత్మఁ। బూనకను గావరమ్మ నీపుత్రుసన్ను॥లలి॥

౭౦॥ వరతరసాహస్ర పత్రాసనమున సింహాసనంబునవలె నధివసించి
ధగధగద్ధగిత రత్నప్రబద్ధకిరీట ము త్తమాంగంబున నొనరదాల్చి
హారినీలమణిజాల సురుచిరాంగదముల లలితబాహువుల నలంకరించి
మేలుబంగరులీల మెఱుగుదేహంబున శంఖచక్రాదులు చాకళింప
కుండలమ్ములఁదాల్చి మార్తాండమండ।లమునవసియించునినుహృదయమునగొల్తు॥లలి॥

౨౧॥ సదయమదీయవిజ్ఞాపనం శృణుతాత ఆయాహితత్క్షణవదాద్యవత్స
పరిపూర్ణ భక్త్యాభవత్సపామిచ్ఛామి కింకార్యముద్దిశ్య కింకరేంద్ర
మద్ధృతయేప్సితం మహితవరం దేహి రయమర్పయామి వరయతదద్య
ముక్తింభవత్పాద భక్తింసమర్పయ దాస్యామితుభ్యంహి తత్తథైవ
యనుచు నేనడ్గ నీవిడినంతమాత్ర।మున నె తఱుగ నెనీవు సంపూర్ణవిభవ॥ లలి॥

౨౨॥ సంసారగహనదేశమ్మునఁ జనిరోగ తతియనుభీకర తస్కరమ్ముగ
ములు నింద్రియేభముల్ ముసరికొనఁగ జరయను కాంతజీవితాశాఖ్యరూప
మునఁద్రోయ యమసర్పమును నాలుకలు గ్రోడ మాసర్తుపదశీవ్ర మహితమైన
యభేదమదలింప నాయుర్ద్రుమము సహర్నిశమూషకము ఖండింపనాయు
వనుమధువు నాను చునుభయంబందుచుండు।నరుభయమువోవ దేనీదు కరుణగలుగ॥ ల॥

౨౩॥ సప్తాశ్వపుత్రికా శైవలినీమధ్యగతధగద్ధగితకోకనదకునఁగ
హరినీలమణికవాటాంతరాళాత్యచ్ఛపద్మరాగాంకితపద్మమునఁగ
నాకాశమండలాభ్యంతరప్రవిభాస్వదంబుజినీనాథబింబమునఁగఁ
గమలాలయావక్త్ర కమలలావణ్యప్రవాహవీక్షార్థదర్పణమనంగ
నీదువక్షస్స్థలంబున నెగడుచున్న । కౌస్తుభాఖ్యమణికినమస్కారమిడుదు॥ లలిత॥

౭౪॥ హరినినమ్మినవారి నాపదల్ సోరవని మొరపెట్టుగతిరావమునఁజెలంగి
హరికథల్ రచియించు నరులకిట్టియశంబు గల్గునన్గతిశుభ్రకాంతినొంది
హరిభక్తులకుముక్తి కరగతంబిట్లని బోధించుగతిహాస్యమున మెలంగి
హరిపూజకులజన్మ మరయనిట్లుప్రసిద్ధ మని తెల్పుగతి సురేఖాళిఁగాంచి
వనజలోచననీహాస్తవనజమందుఁ । గలితమగుపాంచజన్యఁబుఁగొలుతునెపుడు॥ ల॥

౭౫॥ తనదునూరంచులు దామోదరార్చకు ఘనబంధములఁద్రోలు గతినిదెలుపఁ
దనవలయాకృతి దైత్యారిభక్తయశంబుభూచక్రవిక్రాంతిదెలుప
దనదునామముభక్తి తత్పరులకుదైత్య హరుఁడఁసుదర్శనం డగుటదెలుపఁ
దనదురూపము జనార్దనునిరూపముకోటి హరిదళ్యసంకాశమనుటదెలుపఁ
నసురమదమదహస్తిపంచాస్యమైన । నీసుదర్శనచక్రంబు నేస్మరింతు॥ లలిత॥

౭౬॥ రక్షోనిచయశిరః రంజితఘనపుష్ప శేఖరంబుల నిజశిఖనుజుట్టి
దితితనూభవగాత్ర దిగ్ధఘుమఘుమ దురుతరగంధంబు నొడలనలఁది
క్రతుభుగమిత్రవక్షఃస్థలాలంకార బృందంబుదేహమందెల్లఁదాల్చి
పూర్వదేవవ్రాత భూరిమేదోరుధిరార్ఘ్యంబులగు విందులారగించి
మోదమునుజెందునీదుకౌమోదకియను।గదనుశరణంబుగామదిఁగాంతునెంతు॥లలిత॥

౭౭॥ కమనీయరత్నకంకణవిభాసితహస్త వనజాతమునబ్రహ్మదాభానుఁడగుచుఁ
బుండరీకంబునుబోలుకన్గవచెంత వసియింపఁగా శ్వేతభానుఁడగుచు
బహువిధాలంకార భాస్వదంఘ్రులపజ్జ వతిల్లఁగాఁ జిత్రభానుఁడగుచు
వైరులతోనాహవమునఁబోరెడివేళ వాచామగోచర భానుఁడగుచు
నందకాఖ్యరహించు నీచంద్రహాస । నాయకునిగొల్చెదను మన్మనంబునందు॥ ల॥

౭౮॥ పట్టినంతనె దితిపట్టిగుంపులచేతఁ బట్టువడినయట్లు భియమునొందుఁ
గట్టినంతనె నారి ఘనశరదామాళిఁ గట్టినట్లుగనెంచి కలుగుచుండుఁ
దట్టినంతనె రవోద్ధతిచేత బధిరంబు దట్టినట్లుగఁ జేష్ట దక్కియుండుఁ
బెట్టినంతనె యెక్కుఁ బేర్చి జమునిముందు బెట్టినట్లుగ నాశవీడుచుండు
పట్టిభవదీయ శార్ఙశరాసనంబు । పారిపారెడుజెంతు మత్స్వాంతమందు॥ లలిత॥

మత్తేభగర్భిత సీసము.

౭౯॥ కుధరవరోద్ధర గుప్తకుంజరపతీ ధారాధరాంగా హరీరమేశ
కునరగాద్వంద్య వసుంధరేశ్వరలస న్నాళీకపత్రేక్షణా ముకుంద
వివరతార్క్ష్యధ్వజ విష్కిరశ్రవణస ద్బృందారు దుర్గాధవామురారి
కుపరదావానల కుండలీంద్రశయనా బ్రహ్మాదిదేవాధిపా మహాత్మ

కలితమత్తేభసన్నిభ గమనచతుర । మనవిగై కొమ్ము నీమదర్శనమియ్యు॥ లలిత॥

గర్భితమత్తేభవిక్రీడము.

ధరవరోద్ధర గుప్తకుంజరపతీ ధారాధరాంగాహరీ
వరరాడ్వంద్య వసుంధరేశ్వరలస న్నాళీకపత్రేక్షణా
వరతార్క్ష్యధ్వజ విష్కిరత్శ్రవణ సద్వందారుదుర్గాధవా
పరదావానల కుండలీంద్రశయనా బ్రహ్మాదిదేవాధిపా॥

ద్విపద, మత్తకోకిల, గర్భితసీసము.

౧౦॥ నీరదోపమగాత్ర నీరజనేత్ర వారణరక్షణా వరరాజదక్ష
భూరిహాటకభూష భూసురపోష శాత్రవశిక్షణా శశిరమ్యవక్త్ర
నారదస్తుతపాపనాశకనామ భాసురలక్షణా బహుశోభితాత్మ
శారదాధిపవంద్య సారవిచార భవ్యదవీక్షణా వనవాసలోల
ద్విపదవరమత్తకోకిల దివ్యవాక్య । కవివినుత చిత్రచారిత్ర గావుమయ్య॥ లలిత॥

ద్విపదము॥ నీరదోపమగాత్ర నీరజనేత్ర । వారణరక్షణా వరరాజదక్ష
భూరిహాటకభూష భూసురపోష । శాత్రవశిక్షణా శశిరమ్యవక్త్ర
నారదస్తుత పాపనాశకనామ । భాసురలక్షణా బహుశోభితాత్మ

శారదాధిపవంద్య సారవిచార । భవ్యదవీక్షణా వనవాసలోల॥

మత్తకోకిల॥ నీరదోపమగాత్రనీరజ నేత్రవాగణరక్షణా
భూరిహాటకభూషభూసుర పోషశాత్రవశిక్షణా
నారదస్తుత పాపనాశక నామభానురలక్షణా
శారదాధిపవంద్య సారవి చారభవ్యదవీక్షణా॥

రగ॥ శూరాధినాథుండు సోమకసుర వైరి యరవిందభవుని డగ్గరకుఁజేరి
సకలవేదములఁ దస్కరవృత్తిచేమీరి హరియించియంబుధియందుదూరి
యేగంగనాతని హింసింపఁగావారి నిధిఁబ్రవేశించి యా నిర్జరారిఁ
గలయంగవెదకి యాగ్రహమునఁ జలపోరి ఘోరాహవమున నా క్రూరుఁజీరి
సురజనంబులువినుతింప శ్రుతులఁదెచ్చి । యబ్జయోనికొసఁగిన మత్స్యవతార॥

రశ॥ వనధిపాత్రమ్మద్రి వైశాఖమొనరించి సర్పసాధగుణంబు సంఘటించి
యమృతాభిలాష దేవాసురుల్ గమకించి తరువనాగట్టబ్ధిఁ జొరఁగఁగాంచి
ఘనతరకచ్ఛపాకారంబువహియించి యుర్వీధరేంద్రంబునుద్వహించి
పూర్వదేవులకెల్ల మోహంబుగల్పించి యమృతంబుదేవులకరసిపంచి
పరమకారుణ్యమున నింద్రుభయముడించి । భువనజాలంబునెల్లను బ్రోచితీవె॥

౮౩॥ అతిబలాఢ్యుఁడు హిరణ్యాక్షుఁడిల దితిపట్టి ధరనెల్లఁజాపచందమునఁజుట్టి
తొడరివారిధియందుఁ ద్రొక్కంగఁగని పెట్టి వానిమర్దింపఁగఁ బ్రతినవట్టి
దారుణసూకరాకారంబుతోఁబుట్టి మున్నిటనాసోకుమూఁకజెట్టిఁ
దనరారఁబట్టి మస్తకముడుల్లఁగగొట్టి పూన్కితో యమునకుఁ గాన్కవెట్టి
నెత్తిచేధాత్రినీటిపై కెత్తిపట్టి నట్టినిన్గొల్తు నితరులం గట్టిపెట్టి॥ లలిత॥

౮౪॥ జనకు మాటలకు మారనుచు మానకకుమారకుఁకు మాధవుని మాటికినుతింప
హరియిందుఁగననందు మరియెందుఁగలఁడందువిలనిందునముకుందుఁ దెలుపుమనుచుఁ
బటుదంభదోః స్తంభ పరిగుంభితవిజృంభ దసి స్తంభమునుగుంభులదరవ్రేయ
క్షితినేరికినిజేరి ధృతిదేరియొకసారి గననేరని శరీరమెనయుఁదాల్చి
ఖరనఖరకరపత్రాళిఁ గనకకశిపుఁ జీరిప్రహ్లాదుఁ బ్రోచిన నారసింహ॥ ల॥

౮౫॥ వసుధయందదితికిఁ బట్టివై పుట్టి యా పొట్టిమెగలజన్ని గట్టువగుచుఁ
గశ్యపుచేబ్రాహ్మ్యకర్మంబుధర్మంబు మర్మంబులగ్రహించి మతిబలీంద్రు
దరిఁజేరియతనితో ధాటిగానూటిగా సాటిగాకుండు మేల్మాటలాడి
యవనిదానంబొంది యంతపైనంతపై నంతపైనంతపై యఖిలమగుచు
బలిరసాతలవాసుఁగా సలిపినాక పదవిసురపతికిడినని ప్రస్తుతింతు॥లలిత॥

౭౬॥ జమదగ్నికుదయించి శాస్త్రముల్ పఠియించి శస్త్రముల్ గ్రహియించి జగతిమించి
యెలమిమున్యోద్ధుసాటులును గుణ్యాఁగరసాధిపుల కుత్తుకలసాధించికోసి
కార్తవీర్యుని హస్తగణమూర్విమేల్వి స్తరింపగొడ్డటన స్తమింపఁజేసి
జగతినంతయు రక్తసంతానములసిక్తముగఁజేసితద్రక్తమునను జనక
తర్పణమొనర్చి కశ్యపధాతకఖిల ధరణిదానంబొసంగిన పరశురామ॥ ల॥

౭౭॥ రోహిణీసతికుమారుండవైజన్మించి దామోదరాగ్రజత్వంబుగాంచి
యాహవంబునఁబ్రలంబాసురుమర్దించి ఘనమసారనిభాంశుకముధరించి
యలనాడుబహుదారుణాకారమువహించి కరిపురంబునుహలాగ్రమునముంచి
యమునామహోగ్రవేగము నెల్లమడియించి సద్గుణంబులచేఁబ్రశస్తిగాంచి
యవనినాగాయతబలుండవనఁగమించి । తెగడుబలరామమూర్తివి నీవకావె॥ లలిత॥

౭౮॥ వైకుంఠనగరాధివాసుండవీవయ్యు నాభీరపల్లియందలరినావు
తనరంగనస్ఖలితబ్రహ్మచారివై యలఘుసుందరులతోఁ గలిసినావు
పురహరాదికదేవపూజ్యమానుఁడవయ్యుఁ గడువేడ్కతో నాలగాచినావు
ఏపారనెపుడు మాయోపాధికుఁడవయ్యు మాయలెల్లను బరిమార్చినావు
గొప్పలోగొప్పవాఁడవుకొద్దిలోనఁ । గొద్దివీవెయశోదమ్మముద్దుకొడుక॥ లలిత॥

౭౯॥ శ్రుత్యుక్తధర్మముల్ వ్యత్యాసమొనరించి మనుజులబుద్ధుల మతిగలంచి
ధరదురాచారంబు గలుపంగమదినెంచి ప్రబలితిబుద్ధరూపమువహించి
మ్లేచ్ఛరూపంబుచే మెలఁగుధారుణిగాంచి యవనీసురసుతుండవైజనించి
హరియించిదుష్టుల ధరణిధర్మమునించి యొనరింతువాకల్కి తనువుగాంచి
చిత్రచిత్రప్రభావముల్ క్షితినిబరప। బహుసమర్థుండవీవెకా పరమపురుష॥ లలిత।

౮౦॥ దశరథేంద్రునకు నందనుఁడవైజన్మించి ధనురాదిసకలవిద్యలగ్రహించి
యనుజునిగూడి సంయమితోడఁజనుదెంచి వికటాట్టహాసఁదాటకజయించి
మారీచునమ్మునవారాశిలోముంచి మతినిబాహునియమపురికిఁబంచి
కౌశికమౌనియజ్ఞంబుసంరక్షించి మంత్రరహస్యముల్ మతిగ్రహించి
జనవినుతిగాంచినట్టినిన్ సంతతంబు। సారెసారెకుమదినెంతు శ్రీరమేశ॥ లలిత॥

౮౧॥ అన్యోన్యవదనంబు లవలోకనముసేయు చలఘుపర్వోర్విపుల్ తలలుపంప
మామకేచ్ఛాలత మహితఫలాఢ్యయయ్యెనటంచు వైదేహియెదఁదలంపఁ
బ్రతినసార్థకమయ్యె క్షితిఁగృతార్థుఁడనైతి ననిజనకుఁడుమోదమునువహింప
యత్నితార్థంబయ్యెనంచుగాధేయుఁడా నందామృతాబ్ధిస్నానంబొనర్ప
హరునిచాపంబుద్రుంచినయట్టినిన్ను। సర్వకాంక్షాప్రసిద్ధికై సంస్మరింతు॥ లలిత॥

(3)

చ 2॥ కరపంకజమునఁ గంకణము పూనుటయా శ్రితార్థప్రదానార్థమనుటఁ దెలిపె
నవనిజాపాణిగ్రహణమాచరించుట యానవాలిది సత్యమనుట దెలిపె
జానకీమస్తకస్థలిని బ్రాలోయుట యమితంబుగాని ప్రై యనుటఁ దెలిపె
వైదేహిఁగూడి హవ్యమువహ్ని వేల్చుట యఘములీగతి ద్రోతుననుటఁ దెలిపె
సకలవైభవములతోడ సంతసమున । నుర్విపుత్రీపరిణయంబు నొందువేళ॥ లలిత ॥

చ 3॥ ఎవ్వఁడశేషాచలేశ్వగాచలముల కెపుడు రాజయ్యె ముయ్యేడు పార్లు
సంహికేయుండయె సఁగె నజార్జనోర్వీంద్ర కరసహస్ర సహస్రకరులకెవఁడు
ఎవ్వానికిసమస్తపృథ్వీశకీలాల జాలంబు జనకకీలాలమయ్యె
నెవ్వానికుపలసహిత రిపుశిరములు పలహితస్వర్గసోపానశిరము
లయ్యె నట్టిపరశురాము నాహవమున । వీఁకనోడించినట్టి నీకు వినుతి సేతు॥ లలిత॥

చ 4॥ జనకవాక్పాలనాసక్తి సానుజకళత్రుండవై వనికేగి తొడరియచట
మునిప్రాజనంబులుగొని ఖరదూషణప్రముఖరాక్షసుల రూపంబుమాపి
మటిశూర్పణఖ ముక్కు నటికి మారీచునిదూలించి వైదేహిఁగోలుపోయి
హరికుమారుని డాసి హరికులేంద్రుని జేసి హరిసుతుఁగూర్చి యాహరులవలన
సీతవార్త నెఱింగి వినీతుఁడైన । దనుజవిభు నాజిఁగూల్పంగఁదలఁచినావు॥ లలిత॥

౯౫॥ దండంబు మత్తవేదండకుండాదండ భండనసజయ దోర్దండనీకు
దండంబు చండకోదండమండితకాండ తుండఖండిత శత్రుకాండనీకు
దండంబజాండకరండమండలమహా మండితపీనపిచండనీకు
దండంబు కుండలీణ్మండవాఖండలా ఖండదేవ స్తవోద్దండనీకు
శరణుబ్రోవవెయని విభీషణుండువేడ । నభయహస్తమొసంగితి వాక్షణమున॥ లః॥

౯౬॥ ఘట్టించిలాంగూల ఘట్టనంబునఁబీఁకి । గుట్టగుట్టలఁబ్రేయు గట్టులొకఁడు
కుప్పించిగిరగిరం ద్రిప్పి యూప్పరవీధి నప్పళించుచుఉువ్వనందొకండు
జెట్టియైయుంకించి పట్టితేఁగానె త్తిఁగొట్టితా నలుచేతఁబెట్టునొకఁడు
కేరుచొక్కొకసారి నూఱుకోఁడెలంపట్టి బారవైచును పదాల్ పాడుచొకఁడు
నిటుల వేడుకదీర మర్కటులచేత । వార్ధిగట్టించితివియార వన్నెకాఁడ॥ లలిత॥

౯౭॥ ఏకంటకునిపోరు ఢాకకోరువలేక తపనుఁడు దామిత్రిధర్మమందె
నెపుడుచంపునోయంచు నెవ్వానికమరులెంతయు వెఱచుచు మూలఁదాగుచుండి
రేమిచేయునోయంచు నెవ్వానిగనిమునుల్ భయమంది తపములు వదలుచుండి
రెవ్వానికెదురుపోనీడ్చి చేకొనునంచు రంభాదులును బ్రవర్తనలమాని
రట్టిరావణుఁ బుత్రపౌత్రాన్వితముగఁ । ద్రుంచి భువనభయంబెల్లడించితౌర॥ లలి॥

౯౮॥ వింజామరలఁబూని విసరంగఁగొందఱు కొందఱుమతిపరాకులను దెలుప
జయవాక్యములనుతుల్ సలుపంగఁగొందఱు కొందఱుభక్తి ప్రమొక్కులనొనర్పఁ
చిత్రంబులగుకథల్ చెప్పంగఁగొందఱు కొందఱువిక్రమగుణము పొగడ
దేవదేవుఁడటంచుఁ దెలుపంగఁగొందఱు కొందఱాశ్చర్యంబు నొందుచుండ
విజయమునుజారఁగొని యవ్విభీషణేంద్రు।నలరిరాజ్యాభిషిక్తుఁగాసలిపినావు॥ ల॥

౯౯॥ సంతోషమునసభఃస్థలిఁగిన్నరాదులు జయజయధ్వనులచే సన్నుతింప
విబుధసంతతిపుష్పవృష్టినిగురియింప సమరకామినులు నాట్యములొనర్పఁ
బరమపావనసీత కరముసంతోషింప వేడ్కతోఁగపులు సేవింపుచుండ
నఖిలవైభవముల నలరుపుష్పకమెక్కి సురుచిరసాకేతపురముఁజేరి
యలరిపట్టాభిషిక్తుండవగుచుసకల। జనులబ్రోచిననిన్ను నేసంస్మరింతు॥ లలిత॥

౧౦౦॥ మంగళంబిదుదుఁ జిన్మయమంగళాకార మంగళంబిదె శ్రీరమావిహార
మంగళంబిదెభక్తమానససంచార మంగళంబిదెసర్వమంత్రసార
మంగళంబిదెదివ్యమంజులమణిహార మంగళంబిదెదయామయశరీర
మంగళంబిదెభవ్యమహితగుణాధార మంగళంబిదె రిపుమదవిదార
నీకుమంగళహారతుల్ నేనొసఁగితి। సర్వమంగళముల నాకొసంగుమీవు॥ లలిత॥

౧౦౧॥ వసుధపన్ములుపుట్ల వంశరత్నమగు కృష్ణబ్రహ్మశాస్త్రికి, సరససుగుణ
వసతియౌపిచ్చమాంబకు దనూజుండ శంకరవిబుధునకు జఘన్యజుండ
బుధవిధేయుఁడ భవత్పూజాభినిరతుండ వేంకటకృష్ణాఖ్య వెలయువాఁడ
భవదంకితముగ నీపద్యరత్నావళి జతగూర్చి నీకు నొసంగినాఁడఁ
గాన భవద్దివ్యరూపదర్శనమొసంగి జగతినన్ను గృతార్థుని సలుపుమయ్య॥

గద్య॥ ఇది శ్రీపరమేశ్వరకరుణాసమాసాదిత చతుర్విధకవితాధౌరేయ ములుపుట్ల వంశ
పయఃపారావారరాకాసుధాకర కృష్ణబ్రహ్మమనీషితనూభవ సుధీజనవిధేయ
శతావధాని వేంకటకృష్ణ నామధేయ ప్రణీతంబైన
శ్రీ సాకేత కోదండరామ శతకము
శ్రీ సీతారామార్పణము
శ్రీ శ్రీ శ్రీ